నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

ఆదివారం 29 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 29, 2023 | RAJANNA SIRCILLA | పేజీలు PAGES : 12




సిరిసిల్లలో అశేషంగా తరలివచ్చిన భక్తుల మధ్య శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి శోభాయాత్ర

## శోభాయమానం.. వెంకన్న రథోత్సవం

శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సిరిసిల్లలో శనివారం నిర్వహించిన రథోత్సవం కనులపండువను తలపించింది. భక్తుల కోలాటాలు, చిన్నారుల నృత్యాల మధ్య నేత్రపర్వంగా సాగింది. రాష్ట్రంలోనే అతి పెద్దదైన రథోత్సవాన్ని వీక్షించేందుకు భక్తజనం పెద్ద సంఖ్యలో తరలివచ్చింది. గంటకుపైగా సాగిన రథోత్సవంలో కార్మిక క్షేత్రం గోవిందనామస్మరణలతో మార్మోగింది.

**- సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 28**

మధ్యపేజీలో..





## రైతన్నను ఆగం చేసిన కాంగ్రెస్..

# అండగా బీఆర్ఎస్

- స్వరాష్ట్రంలో బాసటగా ముఖ్యమంత్రి కేసీఆర్
- 24గంటల కరెంట్, సాగునీటితో పండుగలా ఎవుసం
- రైతుబంధుతో తొలిగిన పెట్టుబడి ఇబ్బందులు
- నాడు చనిపోతే ₹1.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికే ముప్పతిప్పలు
- నేడు ఇంటికే వస్తున్న ₹5 లక్షల బీమా ● జీర్ణించుకోలేకపోతున్న హస్తం పార్టీ
- నాటి నుంచి నేటి వరకు అన్నదాతలపై అక్కసు
- సమైక్య రాష్ట్రంలో కరెంటు, సాగునీరు ఇవ్వలేక చేతులెత్తేసిన దుస్థితి
- వేలాది మంది ఆత్మహత్యలకు కారణం ● తాజాగా ఎన్నికల వేళ రైతులపై మళ్లీ కుట్రలు
- ఫిర్యాదులతో బయపడుతున్న కుటిలబుద్ధి ● భగ్గుమంటున్న రైతులు

సమైక్య రాష్ట్రంలో 58 ఏండ్ల పాటు పాలించిన కాంగ్రెస్, టీడీపీ రైతన్నను దగా చేశాయి. వ్యవసాయం కుదేలైనా.. రైతన్న అప్పులపాలై ఆత్మహత్యల బాటపట్టినా చోద్యం చూశాయి. అందులో హస్తం పార్టీ అయితే ఏకంగా అన్నదాతల జీవితాలతో చెలగాటమాడింది. 49 ఏండ్ల పాటు పాలించినా కనీస భరోసా ఇవ్వలేకపోయింది. నాడే కాదు, నేడు కూడా అదే తీరుతో ముందుకెళ్తున్నది. ఎన్నికల వేళ రైతుల ప్రయోజనాలకు అడ్డుపుల్లలు వేస్తూ, రైతు వ్యతిరేకి అని మరోసారి నిరూపించుకుంటున్నది. కొద్దిరోజుల క్రితం 24 గంటల కరెంటు ఇవ్వడం వృథా.. మూడు గంటలే సరిపోతుందంటూ స్వయంగా టీపీసీసీ అధ్యక్షుడు రేంవత్‌రెడ్డి మాట్లాడిన విషయం తెలిసిందే. దీనిపై అన్నదాత కోపాగ్ని చల్లారక ముందే.. అదే పార్టీ మరో కుట్రకు తెరలేపింది. రైతుబంధును ఆపాలని ఏకంగా కేంద్ర ఎన్నికల సంఘానికి ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే లేఖ రాసి, హస్తం పార్టీ నిజస్వరూపాన్ని బయటపెట్టారు. రెండు రోజులుగా రైతుల్లో ఆగ్రహం పెల్లుబికుతుండగా, ఇదే పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి 'రైతుబంధు దుబారా ఖర్చు' అంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఒకరి తర్వాత మరొకరు కాంగ్రెస్ అసలు రంగును బయటపెడుతుండగా, కర్షకలోకం భగ్గుమంటున్నది.

**- కరీంనగర్, అక్టోబర్ 28**
**(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

మధ్యపేజీలో..

..9లో

## నాడు ఎకరమన్నా పారిందా..?

నాది జవహర్ నాయక్ తండా. నాకు నాలుగెకరాల భూమి ఉన్నది. ఏండ్ల సంది మా తాతలు, తండ్రులు సాగు చేసిన భూమిని ఇపుడు నేను చేసుకుంటున్న. వరి ఏసిన. పదేండ్ల కింద ఎవుసం అంటే ఆ బాధలు చెప్పరాదు. కాలం కాక, కరెంటు లేక, నీళ్లు లేక గోస గోసయింది. తండాలో ఉన్న మాకు ఎవుసం మీదనే బతుకాయే. వచ్చిరాని కరెంటు, నీళ్లు లేని బోర్లతో ఏసిన ఎకరం పొలం మడి పారలేదు. అద్ద ఎకరంలో వచ్చిన పంటకు గిట్టుబాటు రాలే. అన్ని అప్పులే. దిక్కులేక గీయ వుసం జేసుకుంటూ తండ్లాడినం. అయినా అప్పటి కాంగ్రెసోళ్లు పట్టించుకోలె. కానీ, తెలంగాణ వచ్చినంక కేసీఆర్ సారు రైతుబిడ్డ కాబట్టే మా బాధలు అర్థం చేసుకున్నడు. పెట్టుబడి కోసం బాకీలు చేసే బాధ లేకుండా రైతుబంధు ఇచ్చిండు. కాలం మంచిగైతంది. ఉన్న నాలుగెకరాలు సాగు చేసిన. దిగుబడి మంచిగచ్చింది. మొన్ననే మిషన్ తెచ్చి వరి కోసినం. అమ్మేందుకు మార్కెట్ కమిటీకి తీసుకుని పోవాలని తాలు తీత్తున్న. కేసీఆర్ ఉండవట్టే మాలాంటి రైతులకు మేలు జరుగుతుంది. మా ఊరికి కాలువొత్తదని చెప్పిన్రు. మల్కపేట ప్రాజెక్టు నుంచి నర్మాల దాక కాలువు తవ్విన్రు. ముమ్ముందు మాకు సాగునీటి గోసుండదు. నీళ్లు ఫుల్ ఉంటయ్. కరెంటుకు ధోకా ఉండదు. ఇంత మంచిగా చేస్తున్న కేసీఆర్ సార్ మల్ల రాకుంటే మా రైతులకు ఉరే. మళ్లీ కాంగ్రెసోళ్లను నమ్మి మోసపోవద్దు.

**- భూక్య గంగదాస్,**
**జవహర్ నాయక్ తండా (వీర్నపల్లి)**

## రామన్నకు న్యాయవాదుల మద్దతు

..12లో



బీఆర్ఎస్‌లో చేరిన న్యాయవాదులతో మంత్రి కేటీఆర్

- మంత్రి కేటీఆర్ సమక్షంలో గూలాబీ గూటికి..
- గెలుపు కోసం కృషి చేస్తామన్న లాయర్లు

## కాంగ్రెస్ వస్తే పథకాలు బందే



కథలాపూర్ మండలం పోతారంలో మాట్లాడుతున్న వినోద్ కుమార్, చిత్రంలో వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

- రైతు బంధు అనవసరమని ఉత్తమ్‌రెడ్డి అంటున్నడు
- సంక్షేమ ఫలాలు అందాలంటే బీఆర్ఎస్సే ఉండాలి
- అభివృద్ధి.. సంక్షేమమే మా నినాదం ● 'చల్మెడ'ను ఆశీర్వదించండి
- ఒకసారి అవకాశం ఇవ్వండి ● ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్
- కథలాపూర్‌లో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభోత్సవం ● అభ్యర్థి చల్మెడతో కలిసి ప్రచారం
- బీఆర్ఎస్‌కు మద్దతుగా యాదవుల ఏకగీవ్ర తీర్మానం

.. 12లో

## ఆ పార్టీని నమ్మితే అధోగతే

9లో..

- కర్ణాటకలో ఇచ్చిన హామీలకే దిక్కులేదు
- అక్కడ మోసం చేసినట్టే ఇక్కడ చేస్తుంది
- భవిష్యత్తు బాగుడాలంటే మళ్లీ కేసీఆరే రావాలి
- సుంకె రవిశంకర్‌ను భారీ మెజార్టీతో దీవించాలి
- చొప్పదండి నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో మంత్రి గంగుల కమలాకర్



## బీజేపీని నమ్మివస్తే.. నడిరోడ్డుపై వదిలేసింది

- ఉద్యమకారులను పూర్తిగా విస్మరించింది
- ప్రజా గాయకుడు దరువు ఎల్లన్న
- కాషాయ పార్టీకి రాజీనామా

